RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 402 | 14 ఆదివారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్..

## కార్యకర్తలకు దిశానిర్దేశం



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రాజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# భారీ వర్షాల హెచ్చరిక..

- హైదరాబాద్ అధికార యంత్రాంగానికి హై అలర్ట్
- వర్షాలపై ముందస్తు చర్యలు వేగవంతం చేయాలి.. అన్ని శాఖలకు సీఎం ఆదేశాలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 13:-

హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (జఖ=జు) పరిధిలో భారీ వర్షాల సూచనల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోలీస్, ట్రాఫిక్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్, వాటర్ బోర్డ్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కోర్ అర్బన్ రీజియన్ ప్రత్యేక కార్యదర్శితో పాటు సీనియర్ అధికారులు పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక బృందాలను మోహరించాలని సూచించారు. వర్షాల సమయంలో నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికార యంత్రాంగానికి స్పష్టం చేశారు.




### బీజేపీ జిరాక్స్.. ఆ ఎమ్మెల్యేల కోసం సీఎం విజయ్

## 'షాపింగ్' చేస్తున్నారు


### : స్టాలిన్ ఎద్దేవా



తమిళనాడులో అధికారంలో ఉన్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం, ముఖ్యమంత్రి విజయ్ తీరుపై డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. టీవీకే సర్కార్ బీజేపీకి 'జిరాక్స్ కాపీ'లా మారిందని, అన్నాడీఎంకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి కొనుగోలు చేస్తూ ప్రతిపక్షాన్ని బలహీనపరిచే కుట్రకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శనివారం చెన్నైలోని అన్నా అరివాలయంలో జరిగిన డీఎంకే మహిళా విభాగం సమావేశంలో స్టాలిన్ ప్రసంగించారు. ఇతర రాష్ట్రాల్లో బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక వ్యూహాలనే తమిళనాడులో టీవీకే ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి విజయ్ అన్నాడీఎంకే ఎమ్మెల్యేల కోసం 'షాపింగ్' చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికలు ముగిసి 21 రోజులు కూడా గడవకముందే, వేలికి ఉన్న సిరా గుర్తు చెరగకముందే నలుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారని, వారికి ఎలాంటి ఆఫర్ ఇచ్చి చేర్చుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావిస్తూ, శ్రీవైకుంఠంలో జరిగిన ఒక లైంగిక వేధింపుల ఘటనను స్టాలిన్ ఉదహరించారు. ఈ కేసులో బాధితురాలు టీవీకే సభ్యురాలైతే, నిందితులు కూడా అధికార పార్టీకి చెందిన వారని ఆయన ఆరోపించారు. అయితే, నిందితులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, బాధితురాలినే పార్టీ నుంచి తొలగించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. టీవీకే కార్యకర్తల నుంచి మహిళలకు రక్షణ కల్పించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. గతంలో టీవీకే ప్రభుత్వంపై తాను చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించారని స్టాలిన్ స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామని భావించినప్పటికీ, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు తనను మౌనంగా ఉండనివ్వడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని కూల్చడం తమ ఉద్దేశం కాదని, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా డీఎంకే తన పాత్రను పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో డీఎంకేను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి మహిళా కార్యకర్తలు అంకితభావంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మోదీ, ఔరంగజేబు ఒకే మట్టిలో పుట్టారు

### : సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు




శివసేన (యూబీటీ) సీనియర్ నేత, ఎంపీ సంజయ్ రౌత్ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుతో పోల్చి వివాదానికి తెరలేపారు. ఔరంగజేబు, మోదీ ఇద్దరూ ఒకే గడ్డపై పుట్టారని వ్యాఖ్యానించారు. శనివారం పుణెలో జరిగిన విలేకరుల సమావేశంలో సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. "ఔరంగజేబు ఏ మట్టిలో అయితే పుట్టాడో, మోదీ కూడా అదే మట్టిలో పుట్టారు. ఔరంగజేబు గుజరాత్‌లోని దాహోద్‌లో జన్మించారు కదా?" అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ వ్యక్తిత్వంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయన్ను ఒక 'అఘోరి' అని, 'క్రూరమైన వ్యక్తి' అని అభివర్ణించారు. భారత రాజకీయాల్లో ఇంతటి క్రూరమైన వ్యక్తిని తాను ఎప్పుడూ చూడలేదని తీవ్రంగా విమర్శించారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, బాలాసాహెబ్ ఠాకరే వంటి నేతలు ఈ దేశం మట్టిలో పుట్టినవారని, వారితో మోదీకి పోలిక లేదని రౌత్ పేర్కొన్నారు. ఇదే సమయంలో 'ఇండియా' కూటమి ఐక్యత గురించి మాట్లాడుతూ, సమన్వయం ముఖ్యమని, ఒక సామాన్యుడు కూడా ప్రధాని కావొచ్చని అన్నారు. సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు కేవలం ప్రధాని మోదీని అవమానించడమే కాదని, మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ వంటి మహనీయులు జన్మించిన గుజరాత్ రాష్ట్రాన్ని కూడా అవమానించడమేనని మండిపడ్డారు. విమర్శించడానికి సరైన అంశాలు లేక ప్రతిపక్షాలు నిరాశ, నిస్పృహలతో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాయని బీజేపీ విమర్శించింది. గతంలో కూడా రౌత్, మోదీని ఉద్దేశించి ఇలాంటి చారిత్రక పోలికలతో విమర్శలు చేయడం గమనార్హం.

# యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!

### : నెతన్యాహుతో ట్రంప్

- ఇరాన్‌తో ఒప్పందం కొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశం
- నెతన్యాహుకు ట్రంప్ ఫోన్‌లో స్పష్టమైన సందేశం
- 60 రోజుల కాల్పుల విరమణకు ప్రతిపాదనలు
- హర్మూజ్ జలసంధి పునఃప్రారంభం ప్రతిపాదన
- అణు కార్యక్రమంపై ఇరాన్‌తో మరిన్ని చర్చలు

ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెరపడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కేవలం మరికొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశముందని ఆయనకు తెలిపినట్లు యాక్సియోస్ కథనం వెల్లడించింది. "ఇది మంచి ఒప్పందం.. యుద్ధాన్ని ముగించే సమయం వచ్చేసింది" అని నెతన్యాహుకు ట్రంప్ చెప్పినట్లు సమాచారం. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని ఇరు దేశాల అధికారులు చెబుతున్నారు. గతంలో ఇరాన్‌లో పాలన మార్పే లక్ష్యమని వాదించిన నెతన్యాహు.. ఇప్పుడు ట్రంప్ ముందుకు తీసుకెళుతున్న ఒప్పందాన్ని అడ్డుకోలేమనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇజ్రాయెల్ ఆందోళనలను ఒప్పందంలో పరిగణనలోకి తీసుకుంటారని ట్రంప్‌పై తనకు నమ్మకం ఉందని ఆయన చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ప్రతిపాదిత ఒప్పందంపై ఇజ్రాయెల్ పూర్తిగా సంతృప్తిగా లేదని సమాచారం. ఆంక్షల సడలింపుతో ఇరాన్ చమురు విక్రయాలు పెంచుకొని ఆర్థికంగా బలపడొచ్చని, అదే సమయంలో అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయకపోవచ్చని ఇజ్రాయెల్ వర్గాలు భావిస్తున్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ మాట్లాడుతూ.. అమెరికా తన ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందం కుదుర్చుకుంటున్నప్పటికీ ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణులు, అనుబంధ తీవ్రవాద సంస్థల విషయంలో తమ భద్రతా ఆందోళనలు కాపాడాలని ఆశిస్తున్నామని చెప్పారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం అమెరికా-ఇరాన్ మధ్య త్వరలో ఓ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరే అవకాశం ఉంది. ఇందులో 60 రోజుల కాల్పుల విరమణ, ఇరాన్‌పై ఆంక్షల సడలింపు, అణు కార్యక్రమంపై తదుపరి చర్చలకు మార్గం సుగమం చేసే అంశాలు ఉండనున్నాయి. అలాగే హర్మూజ్ జలసంధిని తిరిగి పూర్తిగా తెరవడం, ఇరాన్ పోర్టులపై అమెరికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది.



RNI No Tel / 2012 /44241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
14 ఆదివారం జూన్ 2026

# ఖమ్మం బాధితురాలిని పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు

హైదరాబాద్: జూన్ 12 (హైదరాబాద్ ఎస్టేట్ )
ఖమ్మంలో అత్యాచారానికి గురైనా మైనర్ బాలికను రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు నీమ్స్ హాస్పిటల్ లో పరామర్శించారు.బాధిత బాలిక తల్లిదండ్రులు రేగళ్ల పార్వతి -రమేష్ కుటుంబాన్ని ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమానుష ఘటనకు కారణం అయిన ఇటువంటి దుర్మార్గున్ని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలో ప్రతి రోజూ ఏదో ఒక చోట మైనర్ బాలికలపై ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే న్యాయ వ్యవస్థ ను మరింత పటిష్టం చేయాలనీ వారు కోరారు ఈ కార్యక్రమంలో గౌడ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఉల్లంగుల యాదగిరి, ఆల్ ఇండియా రజక సంఘం ఉపాధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్, ఆల్ సీనియర్ పాత్రికేయులు ఆత్కూరి సంజీవ్



రాజ్ , టీవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అన్ని కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలి

## :యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్

మెదక్,జూన్13(హైద్రాబాద్ ఎస్టేట్):
రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్ విమర్శించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల నాయకులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపానికి గురైన రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందనీ,ఇది బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు.వడ్లు కొనుగోలు చేసి సమయానికి మిల్లులకు తరలించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. లారీలు సమయానికి రాకపోవడంతో కొనుగోలు ప్రక్రియ నిలిచిపోతుందని, అధికారులు సరైన సమన్వయం చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ముందుగానే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించలీలని అన్నారు.
ధాన్యం డబ్బులు వస్తే రైతు అప్పులు తీర్చుకునేవాడని, రాజయ్య మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే




కారణమని ఆరోపించారు.రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అన్ని కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.

# నకిలీ ఈ–మెయిల్ వివాదం కలకలం.. వృత్తి శిక్షణ విభాగంలో సంచలనం

## ప్రభుత్వ సంస్థ పేరుతో సమాచార ప్రసారం.. సైబర్ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 13:-
ఎల్బీనగర్: వృత్తి విద్యా శిక్షకులకు సంబంధించిన సమాచారాన్ని అనధికారిక ఈ-మెయిల్ ఖాతా ద్వారా పంపిన ఘటన తాజాగా చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై అందిన ఫిర్యాదు మేరకు ఎల్బీ నగర్ సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టగా పలు కీలక అంశాలు బయటపడినట్లు సమాచారం. దర్యాప్తు సందర్భంగా ఒక వ్యక్తిగత జీమెయిల్ ఖాతా నుంచి సంబంధిత సమాచారాన్ని పంపినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అనంతరం జరిగిన పరిశీలనలో సంబంధిత వ్యక్తి తన చర్యపై వివరణ ఇస్తూ లిఖితపూర్వకంగా అంగీకార పత్రం సమర్పించినట్లు సమాచారం.
ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న వ్యవస్థ పేరును వినియోగిస్తూ అధికారిక సమాచారంలా ప్రసారం చేయడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి చర్యలు సమాచార భద్రతకు విఘాతం కలిగించే అవకాశముందని, అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.
ఈ ఘటనకు సంబంధించిన వివరాలను విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. వారి మార్గదర్శకాల మేరకు సంబంధిత సంస్థ యాజమాన్యం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. మరోవైపు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు స్పందిస్తూ ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ప్రభుత్వ విద్యా



సంస్థలతో అనుబంధంగా ఉన్న బాధ్యతాయుత పదవిలో కొనసాగించడం సమంజసమేనా అనే ప్రశ్నను లేవనెత్తుతున్నారు. ఈ అంశంపై వృత్తి విద్యా శిక్షకుల వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది.

# డ్రైవర్ల శ్రమకు న్యాయం చేయాలి.. పోర్టర్‌పై పోరాటానికి సిద్ధమైన కార్మికులు

## పోర్టర్ విధానాలపై డ్రైవర్ల తిరుగుబాటు.. జూన్ 16న కార్యాలయం ముట్టడి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 13:-
హైదరాబాద్: పోర్టర్ సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న డ్రైవర్లకు ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని, ఇందుకోసం జూన్ 16న నిర్వహించనున్న పోర్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు కే. అజయ్‌బాబు పిలుపునిచ్చారు. సాగర్ రోడ్డులోని చింతలకుంట సెంటర్‌లో పోర్టర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముట్టడి ఆందోళనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన అజయ్‌బాబు, సంస్థ డ్రైవర్లను భాగస్వాములుగా పేర్కొంటున్నప్పటికీ వారికి తగిన పారితోషికం అందించడం లేదని విమర్శించారు. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు నిరంతరం పెరుగుతున్నప్పటికీ వాటికి అనుగుణంగా చార్జీలు సవరించకపోవడం వల్ల డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డ్రైవర్ల కష్టానికి తగిన ప్రతిఫలం చెల్లించడంతో పాటు వారి పెండింగ్ సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరించి ఇదే విధానం కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తారని హెచ్చరించారు. అలాగే కార్మిక హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం మరింత చురుకుగా వ్యవహరించాలని, యాప్ ఆధారిత రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ల ప్రయోజనాలను కాపాడే చర్యలు చేపట్టాలని కోరారు.



ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు నరహరి, సీఐటీయూ నాయకులు ఎల్లయ్య, శ్రీరాములు, పోర్టర్ కమిటీ వర్కింగ్ అధ్యక్షుడు తుకారం, ఉపాధ్యక్షుడు మహేష్, కార్యదర్శి సాజిత్, ఖజాంచి దేవ, నాయకులు వినయ్ గౌడ్, లింగస్వామి, రోహిత్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులను అలెర్ట్ చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్
సీఈ నుంచి ఏఈ వరకు అన్ని స్థాయి ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశం...
వరదలకు గురయ్యే రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచన...
రోడ్లు దెబ్బతింటే వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఆదేశం...
ప్రజా రవాణాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచన...
రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశం...
శని, ఆదివారాలు సెలవులు లేవు... అత్యవసరం తప్ప అందరూ ఫీల్డ్‌లోనే ఉండాలని స్పష్టం...
హైదరాబాద్ ఎర్రమంజిల్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితుల పర్యవేక్షణ ,అన్ని ఆర్ అండ్ బి డివిజన్ల నుంచి ఎప్పటికప్పుడు



వివరాలు అందించాలని అధికారులకు ఆదేశం...
భారీ వర్షాల ప్రభావంపై నిరంతర మానిటరింగ్‌కు ప్రభుత్వం సిద్ధం..
రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ & సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..

# యువత హక్కులు, ఉపాధి అవకాశాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి: సీపీఎం పిలుపు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 13:-
రాగన్నగూడ: సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు యువత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర యువజన మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని రాగన్నగూడలో శనివారం పార్టీ కార్యకర్తలు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి మహాసభల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీపీఎం జిల్లా నాయకుడు డి. కిషన్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. జగన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. విద్య పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఉపాధి కల్పనపై ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని పేర్కొన్నారు. పెద్ద వ్యాపార సంస్థలకు అనుకూల విధానాలు అమలు చేస్తూ దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఉద్యోగాల భర్తీ హామీలు అమలు కాకపోవడంతో యువతలో నిరాశ పెరిగిందని తెలిపారు.సమాజంలో విభజనాత్మక రాజకీయాలు పెరుగుతున్నాయని, ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు అన్నారు. నిరుద్యోగం, విద్య, ఉపాధి, ప్రజాస్వామ్య హక్కుల వంటి అంశాలపై యువత సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు. జూన్ 16, 17 తేదీల్లో కొత్తపేటలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి యువజన సమావేశాలకు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన సంఘ ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల హెచ్చరిక..

## ఇబ్రహీంపట్నం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మహేందర్ రెడ్డి కీలక సూచన



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 13:-
ఇబ్రహీంపట్నం: వచ్చే రెండు నుంచి మూడు రోజుల పాటు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ (ఎస్ హెచ్ ఓ) మహేందర్ రెడ్డి, సూచించారు. అనూహ్య వర్షాల కారణంగా రహదారులపై నీరు నిలిచే అవకాశం ఉన్నందున వాహనదారులు వేగాన్ని నియంత్రిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. ముఖ్యంగా పాతబడిన, బలహీనంగా మారిన భవనాల్లో నివసిస్తున్న కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవడం మంచిదని సూచించారు. విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సౌకర్యాలకు సమీపంగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులు, వాగులు, కాలువలు, వర్షపు నీటి ప్రవాహాలు అధికంగా ఉండే ప్రాంతాలకు వెళ్లకుండా దూరంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే మూతలు లేకుండా ప్రమాదకరంగా ఉన్న మురుగు కాలువలు లేదా ఇతర ప్రమాదకర ప్రదేశాలు కనిపిస్తే వెంటనే స్థానిక మున్సిపల్ సిబ్బందికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకుని సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. వర్షాల ప్రభావంతో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వాటిని ఎదుర్కొనేందుకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు, మున్సిపల్, రెవెన్యూ మరియు విద్యుత్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు.ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ తరుణ్ జోషి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు సాగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి, నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.




భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి, హర్యానా మరియు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ గౌరవనీయులు శ్రీ బండారు దత్తాత్రేయ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.ాఇ
మీరు దీర్ఘాయుష్షుతో, సంపూర్ణ ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, దేశానికి మరింత సేవ చేసే అవకాశం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.
జన్మదిన శుభాకాంక్షలతో!! ధ్ఝుఅఝుతీబ ణ్ఘ్తీవఝు

బసవరాజ్ శ్రీనివాస్
తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
14 ఆదివారం జూన్ 2026



రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో పనిచేసే హోంగార్డు నుంచి ఎస్ఐ స్థాయి ఉద్యోగులకు ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగుల కంటే అధిక వేతనం ఇవ్వాలని లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఎం.దశరథ్ నాయక్ కోరారు. శుక్రవారం హైదరాబాద్ బషీర్ బాగ్లో ఆయన మాట్లాడారు. రాత్రినకా, పగలనకా ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో తీవ్ర ఒత్తిడికి లోనై, ఆరోగ్య సమస్యలు వచ్చినా లెక్కచేయకుండా తమ విధుల పట్ల రాజీపడకుండా ఎవరైనా ఉన్నారంటే అది పోలీసులేనని పేర్కొన్నారు. పోలీసుల సేవలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టికోణంతో గుర్తించాలని కోరారు. పోలీసులకు ప్రభుత్వ ఉద్యోగుల కంటే అధిక వేతనాలిచ్చి వారిని మరింత ప్రోత్సహించాలని దశరథ్ నాయక్ కోరారు.

# బాపు ఉన్నప్పుడే బాగుండే తెలంగాణ




యాదాద్రి ఆలయ అభివృద్ధి ఆధ్యాత్మిక వైభవం.. తెలంగాణ గర్వకారణం

యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అద్భుత శిల్పకళతో పునర్నిర్మించిన కేసీఆర్

వేలాది మంది భక్తులకు మెరుగైన దర్శన, వసతి సౌకర్యాల కల్పన

ఆలయ పరిసరాల్లో రహదారులు, పార్కింగ్, మౌలిక వసతుల విస్తరణ

యాదాద్రిని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దిన ప్రభుత్వం...

`` Team Bhavani Praveen

## ఎస్సి, ఎస్టీ, మైనారిటీ దివ్యాంగుల, సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన వట్టిపల్లి సందీప్



హైదరాబాద్ ఎస్టేట్ 13 జూన్ 2026
హైదరాబాద్
శనివారం రోజు ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ ను, తెలంగాణా సచివాలయం మర్యాద పూర్వకంగా కలిసిన వట్టి పల్లి సందీప్ ఈ సందర్భంగా పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి. సమస్యల పరిష్కారనికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా వట్టిపల్లి సందీప్ మంత్రివర్యులు స్పందన కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## జిల్లా అధ్యక్షులు గా కత్తుల లింగస్వామి ఎన్నిక



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి నల్గొండ
శుక్రవారం నాడు తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘశీ నల్లగొండ జిల్లా 20వ మహాసభలో నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు గా కత్తుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి గా నారి ఐలయ్య ల తో పాటు 17 మంది ఆఫీస్ బేరర్స్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా ఉన్న మిగులు భూములను, పోడూ భూములను గుర్తించి భూ పోరాటాలను ఉధృతం చేస్తామని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు దినసారి కూలి 800 రూపాయలు పెంచేవరకు కూలీ పోరాటాలను నిర్వహిస్తామని, ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి బలమైన ఉద్యమాలను జిల్లా వ్యాప్తంగా చేస్తామని తెలిపారు. జిల్లా అధ్యక్షులు గా ఎన్నిక చేసిన వ్యవసాయ కార్మిక సంఘశీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, ప్రజాతంత్ర ఉద్యమ నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.
విప్లవాబి వందనలతో......
కత్తుల లింగస్వామి
జిల్లా అధ్యక్షులు
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘశీ నల్లగొండ జిల్లా కమిటీ.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి ,ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యం



### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

### –వాగులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లవద్దు

### – పిల్లలను నీటి ప్రవాహాల వద్దకు అనుమతించవద్దు.

### – విద్యుత్ తీగలు, స్తంభాల సమీపంలో జాగ్రత్తగా ఉండాలి.

### – అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలి.


### – వాతావరణ శాఖ హెచ్చరికలను నిరంతరం గమనించాలి.

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 13:-
ఇబ్రహీంపట్నం: రాబోయే రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు.
ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా చెరువులు, వాగులు, కాలువలు పొంగిపొర్లే అవకాశమున్నందున ప్రజలు అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు నీటి ప్రవాహాలు అధికంగా ఉండే ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, నీటితో నిండిన లోతైన గుంతల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు. వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, రహదారులపై నీరు నిలిచిన ప్రాంతాల్లో వేగంగా వాహనాలు నడపకూడదని సూచించారు.
నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్, పంచాయతీ రాజ్, రెవెన్యూ, విద్యుత్, పోలీసు మరియు వైద్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేసినట్లు (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధితో చెప్పారు).
లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఇళ్లలోకి వర్షపు నీరు చేరే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చెట్లు కూలే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో వాహనాలను పార్కింగ్ చేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా హెల్ప్‌లైన్ నంబర్లను 100,112,1077,1070, సంప్రదించాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ప్రజలందరూ వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ముఖ్య సూచనలు:
"ప్రజల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యం. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికార యంత్రాంగానికి సహకరించాలి" ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.

# తెలంగాణ లో.. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలన లో... శాంతి – భద్రతలు పూర్తిగా క్షీణించాయి

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఖమ్మం

చిన్నారులు.
మహిళ దళితులు మీద నిరంతరం దాడులు. హత్యలు. అత్యాచారాలు జరుగుతున్నాయి.ప్రభుత్వం. పోలీస్ లు స్పందించటం లేదు. ఖమ్మం జిల్లా రూరల్ మండలం లో 12 ఏళ్ళ మైనర్ బాలిక ( చాకలి (బీసీ) సామాజిక వర్గం కు చెందిన ) పైన రేప్. హత్యాయత్నం కు పాల్పడిన బి. ఆర్ ఎస్ నాయకుడు మహమ్మద్ గౌస్ ను నేటికీ అరెస్ట్ చేయలేదు. హోమ్ శాఖ చాలా నిర్లక్ష్యం గా ఉన్నది :
ఈ ఘటన మీద బిఆర్ఎ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
రిటైర్డ్ ఎడీజీపీ బి ఆర్ ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. మాజీ మంత్రి హరీష్ రావు లు ఎందుకు స్పందించలేదు. ఇటీవల 17 ఏళ్ళ మైనర్ బాలిక మీద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ జరిపిన హత్యాచారం కేసులో స్పందించి చొక్కాలు చించికున్న బి ఆర్ ఎస్ నాయకులు. వామ పక్షం నోరు ఎందుకు మాట్లాడతలేదు.
12 ఏళ్ళ మైనర్ బాలిక మీద బి ఆర్ ఎస్ నాయకుడు చేసిన దారుణం ను ఖండించకపోవడం నిందితుడు బిఆర్ఎస్పార్టీ వాడని...నోరు మెదపటలేదా అని




దళిత బహుజన పార్టీ (డి బి పి) వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రశ్నించారు. నిందుతుడు మహమ్మద్ గౌస్ ను పోస్కో చట్టం ప్రకారం తక్షణమే అరెస్ట్ చేయాలనీ రాష్ట్ర డీజీపీ గారిని డిమాండ్ చేస్తున్నాం : ఈ ప్రెస్ నోట్ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. మోహన్ రావు
దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ( డి బి ఎస్ ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కో : ఆర్డినేటర్ ఇటికాల. గణేష్ పాల్గొన్నారు.

# జనగామ జిల్లా సిర్పూర్ మండలం మాదిగ విద్యార్థుల సమ్మేళనం





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి జనగాం , తేదీ 13-06-2026, చిల్పూర్ గ్రామం. చిల్పూర్ మండలం.
జనగామ జిల్లా పరిధిలోని చిల్పూర్ మండలం చిల్పూర్ గ్రామంలో మాదిగ విద్యార్థులు, కుల పెద్దలతో సమావేశం నిర్వహించడం జరిగింది.

ప్రస్తుతం విద్యాసంస్థలు ప్రారంభం కాబోతున్న సందర్భంలో మాదిగల్లో డ్రాప్ ఔట్స్ గుర్తించి వారిని తిరిగి విద్యాసంస్థలకు పంపాలని మాదిగ ప్రజలను కోరడం జరిగింది.
జూలై 7 న ఎమ్మార్పీఎస్ 32 వ దినోత్సవ సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ చేసుకోవాలి
ఈ కార్యక్రమాన్ని ఎం ఎస్ పి జిల్లాఉపాధ్యక్షులు నాలిమేల నాగరాజు మాదిగ ఏర్పాటు చేశారు
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పైసా రాజశేఖర్ మాదిగ ఎం ఈ ఎఫ్ నాయకులు రాజరాపు రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు
సామాజిక ఉద్యమ నమస్కారాలతో...

-బోడ సునీల్ మాదిగ
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు
జనగామ జిల్లా ఇంచార్జీ

# అమిత్ షా చెబుతున్న ఈ బియ్యం ప్రత్యేకత ఏంటి?

దేశంలో రక్తహీనత, పోషకాహార లోపాలను అరికట్టేందుకు ఫోర్టిఫైడ్ బియ్యం (పోషకాలతో కూడిన బియ్యం) పంపిణీ ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరాను 2028 డిసెంబర్ వరకు కొనసాగించాలని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. ఈ నిర్ణయం వల్ల కోట్లాది మంది లబ్ధిదారుల ఆరోగ్యం స్థితిగతులు మెరుగుపడతాయని ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు.
ఏమిటీ ఫోర్టిఫైడ్ బియ్యం?
ఫోర్టిఫైడ్ బియ్యం అంటే ప్రత్యేకమైన వంగడం ఏమీ కాదు. మనం రోజూ తినే సాధారణ బియ్యానికే ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి కీలక సూక్ష్మ పోషకాలను జోడిస్తారు. ఈ ప్రక్రియలో బియ్యం గింజలపై పోషకాల పూత పూయడం లేదా పోషకాలతో కూడిన గింజలను సాధారణ బియ్యంలో కలపడం జరుగుతుంది. ఈ బియ్యం రుచి, వాసన, రంగులో సాధారణ బియ్యంలాగే ఉంటాయి. వండినప్పుడు కూడా ఎలాంటి తేడా ఉండదు.
ఎందుకింత ప్రాధాన్యం?
భారత్‌లో మహిళలు, పిల్లలతో సహా అన్ని వయసుల వారిలో ఐరన్ లోపం వల్ల కలిగే రక్తహీనత (అనీమియా) తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్‌-5) గణాంకాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దేశంలో చాలా మందికి అన్నమే ప్రధాన ఆహారం. ఇడ్లీ, దోశ, పులావ్, కిచిడీ వంటి ఎన్నో రకాలుగా బి య ్య ని ఁ



ఉపయోగిస్తారు. అందుకే, ప్రజల ఆహారపు అలవాట్లను మార్చకుండా, వారి రోజువారీ భోజనం ద్వారానే పోషకాలను అందించేందుకు ఫోర్టిఫికేషన్ ఒక సులభమైన, సమర్థవంతమైన మార్గమని నిపుణులు చెబుతున్నారు. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు ₹17,082 కోట్లు కేటాయించింది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# ప్రైవేట్ స్కూళ్లకు పిల్లల్ని పంపించవద్దు

### పనికర కృష్ణ బహుజన

### 7దేశానికి వెన్నుముక రేపటి పౌరులు

### 7సమాజ నిర్మాణానికి పునాది విద్యార్థుల లోకం



ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతమైనటువంటి ఉపాధ్యాయులు, క్రమశిక్షణతో విద్యా బోధనలు అందిస్తున్నారని దగ్గర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లల్ని పంపించాలని తల్లిదండ్రులను జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పనికర కృష్ణ బహుజన కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్, స్కూళ్లలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, తల్లిదండ్రుల కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోతున్నారని ప్రభుత్వ బడులలో అయితే ఇంగ్లీష్ మీడియం బోధన జరుగుతుందని శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాటలు బోధిస్తారని మధ్యాహ్న భోజనంతోపాటు, పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, బ్యాగులు లాంటి 24 రకాల వస్తువులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ బడి అంటే జాతి, మతం, వర్ణం, కులం, అందర్నీ ఒకే బెంచ్ పై కూర్చోబెట్టిన ప్రజాస్వామ్య పీఠం అని అనేక శాస్త్రవేత్తలు, కవులు, నాయకులు, ప్రభుత్వ బడిలో నుంచి పుట్టుకొచ్చారని ఆయన అన్నారు. ప్రభుత్వ బడులను బలహీనపరచే కుట్ర జరుగుతుందని తద్వారా ప్రశ్నించే పిల్లలు తగ్గిపోయే ప్రమాదం ఉన్నదని చదివే పిల్లలు కనుమరుగవుతారని ఆలోచించే తరాలు అంతరించి పోతాయని కాబట్టి మన పిల్లల్ని ప్రభుత్వ బడిలో చదివించి సామాజిక న్యాయాన్ని కాపాడాలని ఈ అవకాశం తల్లిదండ్రులు తమ పిల్లల కోసం బంగారు బాట వేసి భవిష్యత్తు మార్చాలని వారి చేతిలోనే ఈ అవకాశం ఉందని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల్ని ప్రభుత్వం బడిలలో చదివించి అప్పుల ఊబిలో నుండి బయటపడాలని ఆయన కోరారు.



ఇటీవల రైల్వే శాఖ వారు ట్రాక్ ప్రక్కన ఇరు వైపులా తమ అధీనంలో గల భూములను సరిహద్దు పెన్సింగ్ వేయడం జరిగింది. దీని వల్ల గ్రామం నుండి తమ పొలాలకు పనులకు వెళ్లేందుకు రైతులకు దారి లేక ఇబ్బంది పడాల్సివస్తుంది. ఈ విషయాన్ని అనకాపల్లి ఎంపీ రమేష్ దృష్టికి తీసుకువెల్లి సమస్య వివరించడం జరిగింది. ఆయన సమస్య పరిశీలనకు రైల్వే అధికారిని పంపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణ మూర్తి , తిర్రి చిరంజీవి, తిర్రి రామారావు, తిర్రి వెంకట సత్యారావు,నిమ్మదల నాగేశ్వరరావు,నిమ్మదల చిరంజీవి,బుదిరెడ్డి వెంకటేశ్వర్లు,తిర్రి రమణ అప్పారావు,తిర్రి నూకరాజు,తిర్రి గోవింద, నిమ్మదల నాగేష్,తిర్రి సన్యాసి నాయుడు,తిర్రి రమణ,మారిశెట్టి ఈశ్వరరావు,తిర్రి రాజారావు,కరణం సహదేవుడు, కరణం నాగేశ్వరరావు మరియు గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# నూతన మంచి నీటి బోరు పనులు ప్రారంభం



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జివిఎంసి 82 వ వార్డు పరిధిలోగల అంజయ్య కాలనీ ప్రాంతంలో నూతన మంచి నీటి బోరు ఏర్పాటు పనులను శు క్రవారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ ల ఆదేశాల మేరకు, రాంకీ గారి సూచనలతో ఈ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రజల ప్రాథమిక అవసరాల తీర్చడమే ధ్యేయంగా ఈ డివిజన్ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా 82వ వార్డు జనసేన పార్టీ కన్వీనర్ ఆళ్ల ఇందు రామచంద్ర రావు మాట్లాడుతూ, ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వార్డు పరిధిలోని ఏ ఒక్కరికీ నీటి సమస్య రాకుండా చూసేందుకు ఈ నూతన బోరు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఇందు రామచంద్రరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కూటమి సభ్యులు , ఎన్టీఆర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బర్నకాని రాము, దీప్తి జిల్లా ప్రధాన కార్యదర్శి భానుమతి, BJP అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ శేషు పపరదేశినాయుడు ప్రముఖ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ బూత్ కోఆర్డినేషన్ మీటింగ్‌కు హాజరైన జిల్లా, మండల నాయకులు





ఎలమంచిలి నియోజకవర్గం బీజేపీ ఎస్ఐఆర్ బూత్ కోఆర్డినేషన్ మీటింగ్‌కు జిల్లా, మండల స్థాయి నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు, జిల్లా కార్యదర్శి & బీఎల్ఏ-1 కోరుపోలు చిన్నారావు, ఎలమంచిలి మండల పార్టీ అధ్యక్షులు కుంద్రపు నాయుడుబాబు, కొండకర్ల పీఏసీఎస్ చైర్మన్ జీబీ సాయిరాం, రాష్ట్ర మైనార్టీ మోర్చా డైరెక్టర్ ఇబ్రహీం బాషా తదితరులు పాల్గొన్నారు. బూత్ స్థాయి కమిటీల బలోపేతం, ఓటరు జాబితా సవరణ, సంస్థాగత నిర్మాణంపై నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# విజయవంతంగా ఎస్పీ సంపర్క్

### నేరుగా సిబ్బంది సమస్యలు ఆలకించిన అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు






జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, పోలీస్ సిబ్బంది సమస్యల తక్షణ పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన వినూత్న వేదిక ఎస్పీ సంపర్క్ ఫోన్-ఇన్ కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో విజయవంతంగా జరిగింది. జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు స్వయంగా ఫోన్ లైన్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బంది సమస్యలను ఆలకించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న సిబ్బంది 93469 12011 నంబర్ ద్వారా అదనపు ఎస్పీ తో నేరుగా మాట్లాడారు. బదిలీలు, పోస్టింగ్స్, సెలవులు, సర్వీస్ మరియు కుటుంబ ఆరోగ్య సమస్యలను అధికారులు దృష్టికి తెచ్చారు. వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు. ప్రతి సమస్యను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రతి శుక్రవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు జరుగుతుంది. వచ్చే ప్రతి ఫిర్యాదును డిజిటల్ రిజిస్టర్‌లో నమోదు చేసి, పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ గిరి, ఎస్సై ప్రసాద్ మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వారిపై పోలీసుల మెరుపు దాడి : ఏడుగురు అరెస్ట్



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావుల ఆదేశాల మేరకు, నక్కపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీబాబు మరియు వారి సిబ్బంది నిన్న రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు. నక్కపల్లి మండలం, ఉపమాక గ్రామం శివార్లలో కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో, నిన్న రాత్రి (గురువారం) పోలీసులు ఆ ప్రాంతంపై మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో డబ్బులు పందాలుగా పెట్టి జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వారి దగ్గర నుండి నగదు ₹6,100/- మొబైల్ ఫోన్లు: 6,మోటార్ సైకిళ్లు: 6 స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితులపై నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సన్నీబాబు తెలిపారు. జిల్లాలో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# యూనిఫామ్ ధరించి విద్యార్థులతో కలిసి డీఈఓ సందడి

### మనబడి మన పండగ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జిల్లా విద్యాశాఖ అధికారి





మనబడి మన పండగ" కార్యక్రమంలో భాగంగా చోడవరంలో జడ్.పి.హెచ్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభ సందర్భంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థులను ఫైవ్ స్టార్ చాక్లెట్లు, ఆపిల్స్ అందించి ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన, ఆధునిక విద్యను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ హైస్కూల్లో చేరిన విద్యార్థులతో ప్రత్యేకంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలు, ప్రతిభాభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ను తన సొంత ఖర్చుతో కుట్టించుకొని, అదే యూనిఫామ్ ధరించి విద్యార్థుల మధ్య ఒక విద్యార్థిలా కలిసిమెలసి పాల్గొన్నారు. ఈ దృశ్యం విద్యార్థులను మాత్రమే కాకుండా ఉపాధ్యాయులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. విద్యార్థుల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల గౌరవం, అనుబంధం పెంపొందించాలనే ఆయన సంకల్పానికి



ఇది నిదర్శనంగా నిలిచింది. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా ఇటీవల అనేక మండలాలు, గ్రామాలను సందర్శిస్తూ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో చురుకుగా పాల్గొంటున్నారు.

# గృహ బాధితురాలుని ఆదుకున్న ఎల్ఐసి ఏజెంట్లు



ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలులతో అద్దె నివాసంలోని మొత్తం సామాగ్రిని కూల్పోయిన బాధితురాలు డి. మహాలక్ష్మిని అనకాపల్లి జీవిత బీమా సంస్థ ఏజెంట్లు ఆదుకున్నారు. వీరి సేవలను అభినందించిన బ్రాంచ్ మేనేజర్ హరి గోపాల్ కూడా వారితో పాటు కలిసి ఆర్థిక సాయంను అందజేశారు. అనకాపల్లి ఎల్ఐసి కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ హరి గోపాల్, విశ్రాంత ఆర్మీ అధికారి, చైర్మన్ క్లబ్ సభ్యులు ముమ్మిన అప్పారావు లు బాధితురాలు డి మహాలక్ష్మికి సుమారు 40 వేల రూపాయలతో కొనుగోలు చేసిన కుటుంబానికి అవసరమైన గ్యాస్ స్టవ్, వంట పాత్రలు, నిత్యావసర సరుకులు, వస్త్రాలు, ఫోన్ అందజేశారు. జీవిత బీమా కార్యాలయంలోని ఏజెంట్ల సంఘంలో సహాయకురాలిగా డి మహాలక్ష్మి పనిచేస్తున్నారు. ఆమె ఇంటికి జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించిన ఏజెంట్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమెను ఆదుకున్నారు. ఏజెంట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు పెంటకోట సైదు నాయుడు, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
14 ఆదివారం జూన్ 2026

# ఘనంగా సక్సెస్ మీట్ అడ్మిషన్ మేళా"





హనుమకొండ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), శాయంపేటలో శుక్రవారం "సక్సెస్ మీట్ కమ్ అడ్మిషన్ మేళా" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా లింగ సమానత్వ సమన్వయకర్తగా శ్రీమతి సునీత విశిష్ట అతిథులుగా శాయంపేట మండల ఎం.ఈ.ఓ బిక్షపతి గోవిందాపూర్ ఉప సర్పంచ్ నరేందర్ స్థానికులు శ్రవణ్ వివిధ మండలాల నుంచి విచ్చేసిన కేజీబీవీ ఎస్ఓ లు సి ఆర్ టి లు పిసిఆర్టి లు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీలలో విద్యార్థినులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, సురక్షిత వసతి, పోషకాహారం, ఉచిత పాఠ్యపుస్తకాలు, వైద్య సదుపాయాలు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు ఉన్నత విద్య అవకాశాల గురించి తల్లిదండ్రులు, విద్యార్థినులకు విపులంగా వివరించారు.

కార్యక్రమంలో కేజీబీవీలలో చదివి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న విద్యార్థినుల విజయగాథలను పంచుకోవడంతో పాటు, పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ టాపర్స్, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను పరిచయం చేశారు. వారి విజయాలు ఇతర విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఈ అడ్మిషన్ మేళా ద్వారా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన బాలికలు, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా కొత్తగా 60 అడ్మిషన్లు నమోదు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కేజీబీవీల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం బాలికల విద్యాభివృద్ధికి, కేజీబీవీలపై అవగాహన పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడిందని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఇంటర్మీడియట్ విద్యలో 50% ఫీజు రాయితీ



ఇంటర్మీడియట్ చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రతినిధులు చేసిన అభ్యర్థనకు ప్రభుత్వం స్పందించింది. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, హనుమకొండ జిల్లా టీఎస్‌జేయూ యూనియన్ అధ్యక్షుడు గణపనేని చంద్రశేఖర్ సమర్పించిన వినతిపత్రాన్ని పరిగణలోకి తీసుకున్న ఇంచార్జి వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ. గోపాల్ , ప్రైవేట్ ఇంటర్మీడియట్ కాలేజీలలో జర్నలిస్టుల పిల్లల చదువులకు ఫీజులో 50% రాయితీ ఇవ్వాలని సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై హనుమకొండ జిల్లా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకత్వానికి, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కడారి భోగేశ్వర్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



ఖిలా వరంగల్ లో కడారి భోగేశ్వర్ తల్లి ఇటీవల మరణించిన సందర్భంగా ఉపాధ్యాయ ఎంఎల్ సి పింగళి శ్రీపాల్ రెడ్డి, కడారి భోగేశ్వర్ ను పరామర్శించారు. శ్రీపాల్ రెడ్డి తో పాటు హన్మకొండ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు తిరుపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీహరి, ములుగు అధ్యక్షుడు యాకూబ్ రెడ్డి,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్,పంచాయితీ రాజ్ ఉపాధ్యాయ పత్రిక సంపాదక సభ్యులు ఎడ్ల ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాంద్రే రఘు, మాల కొండారెడ్డి, మార్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత అరుదైన టీఏవీఐ ప్రక్రియతో తీవ్రమైన గుండె వాల్వ్ వ్యాధికి చికిత్స.

## యశోద మలక్ పేట వైద్యుల ఘనత

మలక్‌పేట యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత అరుదైన, అత్యాధునిక ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న 75 ఏళ్ల వృద్ధ రోగికి నూతన జీవితం ప్రసాదించారు.

అయోర్టిక్ స్టెనోసిస్ అనేది గుండెలోని అయోర్టిక్ వాల్వ్ తీవ్రమైన స్థాయిలో కుంచించుకుపోయే వ్యాధి,ముఖ్యంగా వృద్ధుల్లో వాల్వ్‌పై కాల్షియం పేరుకుపోవడం వల్ల రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఛాతినొప్పి, గుండె వైఫల్యం, స్పృహ కోల్పోవడం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. సమయానికి చికిత్స చేయకపోతే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి అరుదైన వ్యాధి తో బాధపడుతున్న

వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటకు చెందిన కు చెందిన 75 ఏళ్ల వంటేరు మల్లయ్య అనే రోగి తీవ్ర డీజెనరేటివ్ బైకస్పిడ్ అయోర్టిక్ వాల్వ్ వ్యాధి, తీవ్రమైన కాల్సిఫిక్ అయోర్టిక్ స్టెనోసిస్ తో బాధపడుతూ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆశ్రయించారు. సమగ్ర వైద్య పరీక్షలు, గుండె రక్తనాళాల పరీక్ష (సీఏజీ) అనంతరం వైద్యులు టీఏవీఐ ప్రక్రియను సూచించారు.



అత్యాధునిక గుండె వాల్వ్ మార్పిడి ప్రక్రియ

యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌కు చెందిన డా. వెంకట్ రెడ్డి కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 4న అత్యంత ఆధునిక టీఏవీఐ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు.

హనుమకొండ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా కాథెటర్ ద్వారా వాల్వ్ మార్పిడి,మెరిల్ మైవాల్ కృత్రిమ అయోర్టిక్ వాల్వ్ విజయవంతంగా పూర్తి చేశామన్నారు.

ఇంటెన్సివ్ క్రిటికల్ కేర్ పర్యవేక్షణ అవసరం ఉన్నందున సరైన చికిత్స అందించామన్నారు. గుండె సంబంధిత చికిత్స,

అత్యంత అరుదైన టీఏవీఐ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ కేసులో రోగి చాలా వేగంగా కోలుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం సమన్వయ వైద్య సేవల వల్ల రోగి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో

డా. కృష్ణమోహన్ రెడ్డి.జి, సీనియర్ కన్సల్టెంట్, ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తదితరులు పాల్గొన్నారు.

# పాల డెయిరీ విజయవంతానికి కృషి చేయాలి

## – హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,



పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించడానికి డి ఆర్ డి ఏ, డెయిరీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డిఆర్డిఏ, మహిళా డెయిరీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు కానున్న పరకాల మహిళా డెయిరీని విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు పటిష్ట ప్రణాళికతో చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ మేన శ్రీను, డిపిఎం సరిత, పరకాల మహిళా డెయిరీ అడ్మిన్, ప్రొక్యూర్మెంట్ జనరల్ మేనేజర్ కృష్ణ, ప్రొడక్షన్, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సృజన్ కుమార్, ఏపీఎం దివాకర్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర కొరియాపైకి డ్రోన్లు: మాజీ అధ్యక్షుడికి 30 ఏళ్ల జైలు శిక్ష

దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు న్యాయస్థానంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఉత్తర కొరియా రాజధాని ప్యాంగాంగ్‌పైకి సైనిక డ్రోన్లను పంపిన కేసులో సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు ఆయనకు శుక్రవారం 30 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. దేశంలో విధించిన మార్షల్ లా (సైనిక పాలన) విఫలం కావడంతో ఓ సాకును సృష్టించే ఉద్దేశంలో భాగంగా యూన్ ఈ డ్రోన్ల దాడికి ఆదేశించారని కోర్టు నిర్ధారించింది.

2024 అక్టోబర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనలో యూన్ పాత్ర స్పష్టంగా ఉందని న్యాయస్థానం స్పష్టం చేసింది. శత్రువులకు సహకరించడం, అధికార దుర్వినియోగం వంటి అభియోగాల కింద ఆయనను దోషిగా తేల్చింది. ఈ కేసులో యూన్‌తో పాటు మాజీ రక్షణ మంత్రి కిమ్ యోంగ్-హ్యూన్‌కు కూడా 30 ఏళ్ల శిక్ష పడగా, మరికొందరు సైనికాధికారులకు స్వల్పకాలిక శిక్షలను కోర్టు ఖరారు చేసింది.

కాగా, 2024 చివర్లో మార్షల్ లా విధించి తిరుగుబాటుకు యత్నించిన కేసులో యూన్ సుక్ యోల్ ఇప్పటికే యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే. నాడు ఆయన మార్షల్ లా విధించారు. కానీ ప్రజాప్రతినిధులు సహా అందరి నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో గంటల వ్యవధిలో దానిని విరమించుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయన అభిశంసనకు గురై పదవిని కోల్పోయారు. ఉత్తర కొరియాను రెచ్చగొట్టి, ఆ దేశం నుంచి ప్రతిస్పందన రాబట్టేందుకే 10కి పైగా డ్రోన్లను పంపారని ప్రాసిక్యూటర్లు వాదించారు. తద్వారా ఉద్రిక్తతలు సృష్టించి, రాజకీయ ప్రత్యర్థులను దేశ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరించి మార్షల్ లా విధించే పన్నాగం పన్నారని ఆరోపించారు. అయితే, యూన్ తరపు న్యాయవాదులు ఈ ఆరోపణలను



తోసిపుచ్చారు. ఉత్తర కొరియా ప్రయోగించిన చెత్త బెలూన్ల వంటి కవ్వింపు చర్యలకు ప్రతిస్పందనగానే డ్రోన్లను పంపామని, ఈ తీర్పుపై అప్పీల్ చేస్తామని వారు పేర్కొన్నారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో ఈ కేసు విచారణ చాలావరకు రహస్యంగా సాగింది.


## నిరుద్యోగులకు శుభవార్త: ఏపీలో 529 వైద్య పోస్టుల భర్తీకి ప్రకటన



ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగార్థులకు వైద్య, ఆరోగ్య శాఖ తీపి కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, కాంట్రాక్టు ప్రాతిపదికన 419 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియ జూన్ 13, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా స్టాఫ్ నర్సు పోస్టులతో పాటు 24 ఫార్మసిస్ట్, 86 మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. మొత్తంగా 529 పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమైంది. ఎంపికైన అభ్యర్థులను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (UPHC), ప్రభుత్వ ఆసుపత్రులు, నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (NICU), జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ల వంటి వివిధ విభాగాలలో నియమించనున్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం (11వ తేదీ) వెలువడిన ఈ ప్రకటన ప్రకారం, అర్హులైన అభ్యర్థులు జూన్ 30, 2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు మరియు ఎంపిక విధానానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లను సందర్శించాలని అధికారులు సూచించారు.

## ముంబైలో ఖర్చులు భరించలేను.. హైదరాబాద్‌కు వెళ్లేందుకు అనుమతివ్వండి: బాంబే హైకోర్టును ఆశ్రయించిన వరవరరావు

భీమా కోరేగావ్-ఎల్గార్ పరిషత్ కేసులో నిందితుడైన ప్రముఖ విప్లవ కవి, 85 ఏళ్ల పి. వరవరరావు దాఖలు చేసిన పిటిషన్‌పై బాంబే హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. తన నివాసాన్ని ముంబై నుంచి హైదరాబాద్‌కు మార్చుకునేందుకు అనుమతించాలని కోరుతూ ఆయన ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రెండు వారాల్లోగా స్పందన తెలియజేయాలని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)ను ఆదేశిస్తూ న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. జస్టిస్ అజయ్ గడ్కరీ, జస్టిస్ కమల్ ఖాతాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ముంబైలో నివాసం ఉండటం ఆర్థికంగా పెనుభారంగా మారిందని, వృద్ధాప్యంలో ఇక్కడి జీవన వ్యయాన్ని భరించలేకపోతున్నానని వరవరరావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తన నెలవారీ పింఛను సుమారు రూ. 50,000 ఉండగా, ముంబైలో జీవన వ్యయం రూ. 77,000 దాటుతోందని, ఇది తనకు భారంగా మారిందని ఆయన వివరించారు. భీమా కోరేగావ్ కేసులో బెయిల్ పొందిన వరవరరావు, కోర్టు అనుమతి లేకుండా గ్రేటర్ ముంబై పరిధిని దాటి వెళ్లరాదన్న షరతుపై ప్రస్తుతం అక్కడే నివసిస్తున్నారు. ఇదే అభ్యర్థనతో ఆయన గతంలో ఎన్ఐఏ ప్రత్యేక కోర్టును ఆశ్రయించగా, ఈ ఏడాది మార్చి 16న ఆ పిటిషన్ తిరస్కరణకు గురైంది. సుప్రీంకోర్టు విధించిన బెయిల్ షరతులను సవరించే అధికారం తమకు లేదని ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. 2018 ఆగస్టులో అరెస్టయిన వరవరరావుకు, ఆరోగ్యం క్షీణించడంతో 2021లో బాంబే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు



చేసింది. అనంతరం 2022లో సుప్రీంకోర్టు వైద్య కారణాలతో ఆయన బెయిల్‌ను ఖరారు చేసింది. తాజాగా ఎన్ఐఏ తన ప్రత్యుత్తరాన్ని దాఖలు చేసిన తర్వాత ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జరగనుంది.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# మళ్లీ అలాంటి పాత్రలు ఎప్పుడు వస్తాయో..

## ఎదురుచూస్తున్నానన్న జాతీయ అవార్డు నటి



'మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న కీర్తి సురేశ్, తాజాగా తన కెరీర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రంలో తాను పోషించిన సావిత్రి పాత్ర తరహాలోనే, మళ్లీ అంతటి బలమైన మరియు గుర్తింపు తెచ్చే పాత్ర కోసం ఎదురుచూస్తున్నానని ఆమె వెల్లడించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి, తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు."మహానటి నా జీవితాన్నే మార్చేసింది. అంతటి గొప్ప నటి పాత్రను పోషించడానికి మొదట్లో భయపడినప్పటికీ, అది ఒక అరుదైన అవకాశం అని నాకు తెలుసు. ఆ చిత్రం నాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే, గత కొంతకాలంగా ఆ స్థాయి విజయం దక్కలేదు. ప్రస్తుతం మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ పాత్రల కోసమే ఎదురుచూస్తున్నాను" అని కీర్తి సురేశ్ వివరించారు. మహానటి విడుదలైన తర్వాత దాదాపు ఆరు నెలల పాటు తనకు ఒక్క సినిమా ఆఫర్ కూడా రాలేదని ఆమె గతంలోనే పేర్కొన్న సంగతి తెలిసిందే.ప్రస్తుతం కీర్తి సురేశ్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆమె నటించిన తాజా తమిళ చిత్రం 'రివాల్వర్ రీటా' విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే, బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు సరసన 'రఫ్తార్' అనే చిత్రంలో నటిస్తున్నారు; ఇది జూలైలో విడుదల కావాల్సి ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో 'రౌడీ జనార్ధన', 'రెండు జెళ్ల సీత' చిత్రాలతో పాటు, తమిళంలో 'కన్నివేది', మలయాళంలో 'తోట్టం' వంటి విభిన్న ప్రాజెక్టులతో ఆమె బిజీగా గడుపుతున్నారు. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూనే, మరో 'మహానటి' వంటి ప్రాముఖ్యత ఉన్న పాత్ర కోసం ఆశిస్తున్నానని ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# అఖిల్ 'లెనిన్' విడుదల వాయిదా..

## కొత్త తేదీని ప్రకటించిన నాగార్జున



అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'లెనిన్' విడుదల వాయిదా పడింది. ఈ విషయాన్ని ఆయన తండ్రి, ప్రముఖ నటుడు కింగ్ నాగార్జున అధికారికంగా ప్రకటించారు. సినిమాను జూలై 10న విడుదల చేయనున్నట్లు ఆయన తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు.ఈ వాయిదాకు గల కారణాన్ని నాగార్జున స్పష్టంగా వివరించారు. "లెనిన్ చిత్రబృందం నన్ను కలిసి, సినిమాను మరింత ప్రత్యేకంగా, 100 శాతం అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు మరికొంత సమయం కావాలని కోరారు. వారిలోని అభిరుచి, స్ఫూర్తి చూసి నేను అంగీకరించాను" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు.అంతేకాకుండా, సినిమాపై అంచనాలు పెంచేలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మనోడు జూలై 10న వస్తున్నాడు. నేను మళ్ళీ చెబుతున్నా, మీరు ఒక కొత్త అఖిల్‌ను చూస్తారు! 'లెనిన్' అనుభవానికి సిద్ధంగా ఉండండి" అంటూ అభిమానుల్లో ఉత్సాహం నింపారు. నాగార్జున ప్రకటనతో సినిమా విడుదల తేదీపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది. నాణ్యమైన చిత్రాన్ని అందించాలనే లక్ష్యంతోనే చిత్రబృందం ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.

# RRR, బాహుబలి, రావ్ బహదూర్.. వెంకటేష్ మహా ఆ స్థాయిలో తీశాడా?




పర్ఫెక్ట్ సినిమా లవర్స్ కు ఎక్కువగా నచ్చే సినిమాల్లో కేరాఫ్ కంచెరపాలెం టాప్ లిస్టులో ఉంటుంది. అయితే ఆ దర్శకుడిని వస్తున్న నెక్స్ట్ మూవీ రావ్ బహదూర్. టాలీవుడ్ యాక్టర్ సత్యదేవ్ హీరోగా నటించిన ఈ సినిమా సైకలాజికల్ డ్రామాగా ఉండనుంది. ఇక గతంలో KGF లాంటి కమర్షియల్ సినిమాల గురించి వెంకటేష్ చేసిన కామెంట్స్ కాంట్రవర్సీ అయిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు సత్యదేవ్ చేసిన కామెంట్స్ మళ్ళీ అదే రేంజ్ లో హాట్ టాపిక్ గా వైరల్ అయ్యేలా ఉన్నాయి. టీజర్ లాంచ్ ఈవెంట్ లో టీజర్ లోని విజువల్స్ తో పాటు స్టేజ్ మీద సత్యదేవ్ మాట్లాడిన మాటలు ఓ వర్గం వారికి షాక్ ఇచ్చేలా ఉన్నాయి. ఈ ఈవెంట్ లో సత్యదేవ్ తన సినిమాపై ఉన్న నమ్మకంతో ఏకంగా బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ హిట్స్ తో రావ్ బహదూర్ ను పోల్చాడు. భవిష్యత్తులో మన తెలుగు సినిమా గొప్పదనం గురించి మాట్లాడుకుంటే.. ఆ రెండు క్రేజీ సినిమాల పక్కన రావ్ బహదూర్ పేరు కూడా కచ్చితంగా ఉంటుందని స్టేట్మెంట్ ఇచ్చాడు. జనరల్ గా ఇలాంటి పెద్ద పోలికలు తెచ్చినప్పుడు సోషల్ మీడియాలో ట్రోల్స్ గట్టిగానే పడతాయి. కానీ సత్యదేవ్ లాంటి కంటెంట్ నమ్ముకునే హీరో ఈ మాట చెప్పడంతో అసలు దీని వెనుక లాజిక్ ఏంటని ఫ్యాన్స్ ఆలోచిస్తున్నారు. ఆయన ఈ పోలికను బాక్సాఫీస్ కలెక్షన్స్ యాంగిల్ లో చెప్పలేదని, కేవలం మేకింగ్ స్టాండర్డ్స్ పరంగానే ఈ కామెంట్స్ చేశాడని ఇండస్ట్రీలో ఒక టాక్ నడుస్తోంది. రాజమౌళి తెరకెక్కించిన ఇండస్ట్రీ హిట్స్ పేర్లను వాడటం ద్వారా సత్యదేవ్ ఈ సినిమాపై జనాల్లో ఒక బజ్ తీసుకువచ్చే ప్రయత్నం చేశాడు. కమర్షియల్ హంగులు, మాస్ ఫైట్లు లేకపోయినా.. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఇంటర్నేషనల్ లెవెల్ కు తగ్గట్లుగా వెంకటేష్ మహా ఈ చిత్రాన్ని ఎలా మలిచాడో చెప్పడానికే ఆయన అలా మాట్లాడి ఉంటాడని చాలామంది ఫీల్ అవుతున్నారు. సత్యదేవ్ చేసిన ఈ కామెంట్స్ పై ఆడియన్స్ నుంచి రకరకాల రియాక్షన్స్ వస్తున్నాయి. సినిమా రిలీజ్ కు ముందే అంత పెద్ద ఎపిక్ సినిమాలతో పోల్చుకోవడం కొంచెం ఓవర్ కాన్ఫిడెన్స్ ఏమో అని కొందరు అంటున్నారు. ఇంకొందరు మాత్రం కంటెంట్ పై ఆ టీమ్ కు ఉన్న నమ్మకానికి ఇది ప్రూఫ్ అని, క్వాలిటీ నిజంగా అంత బాగుంటే ఆ రెస్పెక్ట్ దక్కుతుందని సపోర్ట్ చేస్తున్నారు. ప్రస్తుతానికైతే సత్యదేవ్ స్పీచ్ తో సినిమా చుట్టూ ఒక వైబ్ అయితే క్రియేట్ అయింది. అయితే ఒక సైకలాజికల్ డ్రామా నిజంగానే ఆ రేంజ్ స్టాండర్డ్స్ తో ఉందా లేదా అనేది జూలై 3న థియేటర్లలోకి వచ్చాకే క్లారిటీ వస్తుంది.

# కాశీలో రేణు దేశాయ్.. కొత్త ప్రాజెక్ట్‌పై ఆసక్తికర అప్‌డేట్!



సెకండ్ ఇన్నింగ్స్‌లో వరుసగా విభిన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న రేణు దేశాయ్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా తన కొత్త సినిమా షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను అభిమానులతో పంచుకున్నారు.అడ్వర్టైజింగ్ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన యమునా కిశోర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శంకర్ ఇందుచూడన్ హీరోగా నటిస్తున్నారు. ఇందులో రేణు దేశాయ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ ఆధ్యాత్మిక నగరం కాశీలో జరుగుతోంది. ఈ సందర్భంగా రేణు దేశాయ్ తన ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేశారు. దర్శకుడు యమునా కిశోర్‌తో పనిచేయడం చాలా ప్రత్యేకంగా అనిపిస్తోందని, శంకర్ ఇందుచూడన్ వంటి ప్రతిభావంతుడైన నటుడితో కలిసి నటించడం ఉత్సాహాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు.అంతేకాకుండా, మహాదేవుడి క్షేత్రమైన కాశీలో షూటింగ్ జరగడం తనకు దైవానుగ్రహంగా భావిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ సినిమా కథ ఏమిటి? టైటిల్ ఏంటి? అనే విషయాలను మాత్రం గోప్యంగానే ఉంచారు. దీంతో రేణు దేశాయ్ కొత్త ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ట్రెండీ అవుట్‌ఫిట్‌లో జియా.. గ్లామర్ ఓవర్ లోడెడ్!



తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ జియా శంకర్. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. షుగర్ అండ్ స్పైస్ అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, షేర్ చేసిన ట్రెండీ లుక్ ఇప్పుడు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం..

అదిరిపోయిన జియా శంకర్ లేటెస్ట్ లుక్:

జియా శంకర్ తన తాజా ఫోటోషూట్ కోసం ఎంచుకున్న కలర్ ఫుల్ కాంబినేషన్ అదిరిపోయింది. ఆమె త్రీ-పీస్ కో-ఆర్డ్ సెట్ ధరించి ఎంతో స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తోంది. ఇక లైట్ ఎల్లో కలర్ క్రాప్ టాప్, దానికి కాంబినేషన్‌గా ఆలివ్ గ్రీన్ కలర్ హై-వైస్టెడ్ మినీ ర్యాప్ స్కర్ట్ వేసుకుంది. దీనిపై సాఫ్ట్ పింక్ కలర్ లాంగ్ స్లీవ్ కార్డిగాన్ ధరించి, తన గ్లామర్‌తో అందరినీ కట్టిపడేస్తోంది. ఇక ఈ వెస్ట్రన్ లుక్‌లో జియా చార్మింగ్ అండ్ కాన్ఫిడెంట్ లుక్స్ నెటిజన్లకు నిద్ర లేకుండా చేస్తున్నాయి.

తెలుగు సినిమాతోనే కెరీర్ స్టార్ట్ చేసింది:

చాలా మందికి తెలియని విషయం ఏంటంటే.. జియా శంకర్ తన నటన ప్రయాణాన్ని మన టాలీవుడ్ నుంచే మొదలుపెట్టింది. 2013లో వచ్చిన 'ఎంత అందంగా ఉన్నావే' అనే తెలుగు సినిమాతో ఆమె వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత 2018లో వచ్చిన 'హైదరాబాద్ లవ్ స్టోరీ' అనే రొమాంటిక్ కామెడీ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఆ తర్వాత హిందీ టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి 'మేరి హానికారక్ బీవి', 'కాటేలాల్ అండ్ సన్స్' వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.

బిగ్ బాస్ మరియు మరాఠీ బ్లాక్‌బస్టర్:

ఇక కేవలం నటిగానే కాకుండా రియాలిటీ షోస్ ద్వారా కూడా జియా బాగా పాపులర్ అయింది. హిందీ 'బిగ్ బాస్ ఓటీటీ' లో కంటెస్టెంట్‌గా పాల్గొని తన బోల్డ్ అండ్ క్యూట్ ఆటతీరుతో మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది. ఇక 2022లో రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా జంటగా నటించిన మరాఠీ బ్లాక్‌బస్టర్ మూవీ 'వేద్' సినిమాతో మరాఠీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాలో ఆమె చేసిన నటనకు విమర్శకుల నుండి సైతం ప్రశంసలు దక్కాయి.


కోలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ.. రీసెంట్ హిట్:

ప్రస్తుతం జియా శంకర్ కెరీర్ కొత్త పుంతలు తొక్కుతోంది. తమిళ్ ఇండస్ట్రీలో హీరోయిన్‌గా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో, ఆమె లీడ్ రోల్ చేసిన 'కాదల్ రీసెట్ రిపీట్' సినిమా ఆమెకు పెద్ద ప్లస్ అయింది. ఇక మదుంకేశ్, అర్జున్ అశోకన్ హీరోలుగా నటించిన ఈ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా మూవీ.. ఈ ఏడాది మార్చిలోనే రిలీజ్ అయి థియేటర్లలో ప్రేక్షకులను బాగా అలరించింది. ఇక ఈ సినిమా సక్సెస్‌తో తమిళ్‌లో కూడా జియాకు క్రేజ్ అమాంతం పెరిగిపోయింది.

భాష ఏదైనా సరే.. తనదైన నటనతో, చార్మింగ్‌తో ప్రేక్షకుల మనసులు గెలవడం జియా శంకర్‌కు వెన్నతో పెట్టిన విద్య. అటు సినిమాల్లో నటిస్తూనే, ఇటు సోషల్ మీడియాలో ఇలాంటి ట్రెండీ అండ్ గ్లామరస్ ఫోటోషూట్స్‌తో ఫ్యాన్స్ గుండెల్లో స్పెషల్ ప్లేస్ సంపాదించుకుంటోంది. ఇక రాబోయే రోజుల్లో ఈ ముద్దుగుమ్మ మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో తెలుగు, తమిళ్ ప్రేక్షకులను అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

# వందే భారత్‌లో ప్రయాణం..

## పాత రోజులు గుర్తుచేసుకుని ఎమోషనల్ అయిన సోనూ సూద్



ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ ఇటీవల వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వే సాధించిన ప్రగతిని ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా తన అనుభవాలను పంచుకున్నారు.ప్రస్తుతం వందే భారత్ రైలులో ప్రయాణిస్తున్నానని పేర్కొన్న సోనూ సూద్, దేశంలోని రైల్వే వ్యవస్థ ఇంతగా అభివృద్ధి చెందడం గర్వకారణమని అన్నారు. రైలులోని ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన ఆహారం, సిబ్బంది ప్రవర్తన, ప్రయాణికులకు అందిస్తున్న సేవలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు.ఈ ప్రయాణం తన మొదటి రైలు ప్రయాణాన్ని గుర్తు చేసిందని ఆయన చెప్పారు. నాగ్‌పూర్‌లో చదువు పూర్తి చేసిన తర్వాత నటుడు కావాలనే కలతో ముంబైకి వెళ్లిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో రైళ్లలో రిజర్వేషన్ కూడా దొరకక, పొడవాటి కంప్యూటర్ పేపర్లను మడతపెట్టి జనరల్ బోగీల్లో ప్రయాణించేవాళ్లమని తెలిపారు. రాత్రిళ్లు పడుకోవడానికి చోటు లేక రైలు టాయిలెట్‌ల దగ్గర నేలపై పేపర్లు పరుచుకుని నిద్రించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు.అప్పటికీ, ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చిందని, వందే భారత్ వంటి అత్యాధునిక రైళ్లను నడిపే స్థాయికి భారతీయ రైల్వే చేరుకోవడం గొప్ప విషయమని సోనూ సూద్ కొనియాడారు. సామాన్య ప్రజల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చిన రైల్వే శాఖకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దేశ అభివృద్ధిలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# గుర్తుంచుకోండి... ఇది టీజర్ మాత్రమే: మహేశ్ బాబు



టాలీవుడ్ విలక్షణ నటుడు సత్యదేవ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రావు బహద్దూర్'. ఈ సినిమా టీజర్‌ను సూపర్ స్టార్ మహేశ్ బాబు శుక్రవారం సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. తన నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రాన్ని సమర్పిస్తుండటంతో మహేశ్ ఈ టీజర్‌పై ప్రత్యేకంగా స్పందించారు.

టీజర్‌ను పంచుకుంటూ.. "గుర్తుంచుకోండి... ఇది కేవలం టీజర్ మాత్రమే!! 'రావు బహద్దూర్' అసాధారణమైన విజన్‌ను తెరపైకి తీసుకొచ్చిన చిత్ర బృందానికి నా అభినందనలు. ఈ టీమ్ గురించి గర్వంగా ఉంది" అని మహేశ్ బాబు తన పోస్టులో పేర్కొన్నారు. జూలై 3న ఈ సినిమా థియేటర్లలోకి వస్తోందని కూడా ప్రకటించారు.'ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' ఫేమ్ వెంకటేశ్ మహా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో సత్యదేవ్‌కు జోడీగా దీపా థామస్ నటిస్తోంది. మహేశ్ బాబు సమర్పణలో జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో పాటు శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఏ ప్లస్ మూవీస్, మహాయాన మోషన్ పిక్చర్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన రాబట్టుకుంటోంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు స్వయంగా ప్రమోట్ చేయడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.




# రొమాంటిక్ హారర్ చిత్రంలో సయీ.. అదే అత్యంత పెద్ద సవాలంట!



'మేజర్', 'స్కంద' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన నటి సయీ మంజ్రేకర్, తాను నటిస్తున్న తాజా చిత్రం 'ఇకాయ్' తన కెరీర్‌లోనే అత్యంత సవాలుతో కూడుకున్నదని తెలిపారు. రాఘవ్ జుయల్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ రొమాంటిక్ హారర్ సినిమా కోసం తాను ఎంతో శ్రమించాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో సయీ మంజ్రేకర్ మాట్లాడుతూ, "ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో 'ఇకాయ్' నాకు అతిపెద్ద సవాలు విసిరింది. షూటింగ్ సమయంలో కొన్నిసార్లు నా కంఫర్ట్ జోన్ దాటి నటించాల్సి వచ్చింది. కొన్ని సన్నివేశాల్లో సహజమైన భావోద్వేగాలను పండించడం కష్టంగా అనిపించినప్పటికీ, ఇలాంటి అనుభవాలే ఒక నటిగా నన్ను మెరుగుపరుస్తాయని నమ్ముతున్నాను," అని వివరించారు. ఈ చిత్రంలో తన నటనలోని కొత్త కోణాన్ని ప్రేక్షకులు చూస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.రాజ్ సింగ్ చౌదరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ముంబైలోని కొలాబా ప్రాంతంలో జరిగింది. యాక్షన్, డ్రామా తరహా పాత్రలకు భిన్నంగా ఓ రొమాంటిక్ హారర్ కథలో నటించడం తన కెరీర్‌కు ప్లస్ అవుతుందని సయీ భావిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న 'ఇకాయ్' చిత్రాన్ని 2027 ప్రథమార్థంలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.